గ్రాట్యుటీ ఉద్యోగి హక్కు

- సర్కార్ ఔదార్యం కానేకాదు
- స్పష్టం చేసిన హైకోర్టు

హైదరాబాద్, జూలై 8 (నమస్తే తెలంగాణ): గ్రాట్యుటీ ఉద్యోగి హక్కు అని, అదేమీ మేనేజ్‌మెంట్ ఇచ్చేది కాదని హైకోర్టు స్పష్టం చేసింది. పెంచిన సీలింగ్ ప్రకారం ఉద్యోగులు గ్రాట్యుటీకి అర్హులంటూ పీఎఫ్ అప్పిలేట్ అథారిటీ ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలని కోరుతూ ఎలక్ట్రానిక్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీఐఎల్)వేసిన అప్పీళ్లపై జస్టిస్ సూరేపల్లి నంద ఇటీవల తీర్పు చెప్పారు. వందల సంఖ్యలో ఉద్యోగులు 2007 నుంచి 2010 మధ్య రిటైర్ అయ్యారు. వాళ్లకు గ్రాట్యుటీ సీలింగ్ పరిమితి రూ.3.5 లక్షలు కాకుండా రూ.10 లక్షలు చెల్లించాలని పీఎఫ్ అప్పిలేట్ అథారిటీ తీర్పు చెప్పింది. ఈ వాదనలను ఉద్యోగుల తరపు న్యాయవాది పీవీ కృష్ణయ్య వ్యతిరేకించారు. వాదనల అనంతరం హైకోర్టు.. పీఎఫ్ అప్పిలేట్ అథారిటీ తీర్పు ప్రకారమే గ్రాట్యుటీ చెల్లించాలని ఇప్పటికే చెల్లించిన మొత్తం మినహా మిగిలిన నగదును వడ్డీతో చెల్లించాలని తీర్పు వెలువరించింది.

ఆన్‌లైన్ రోస్టింగ్.. రోత!

- ఇష్టారీతిన రెచ్చిపోతున్న నెటిజన్లు
- తప్పుడు వ్యాఖ్యలు చేస్తే జైలుకే
- రోత రోస్టింగ్ చేసిన వారిపై కేసు

హైదరాబాద్, జూలై 8 (నమస్తే తెలంగాణ): ఆన్‌లైన్‌లో మృగాళ్లు రెచ్చిపోతున్నారు. చిన్నారులు, తల్లి, చెల్లి, తండ్రి.. అనే బంధాలకు విలువలేకుండా రోతగా రోస్టింగ్ చేస్తున్నారు. వీరి వికృతతీరుతో నలుగురు ఆన్‌లైన్‌లో కూర్చొని కబుర్లు చెప్పుకునే రోస్టింగ్ విధానం రానురానూ పరమ రోతగా తయారవుతున్నది. ఇటీవల ఓ చిన్నారిని తండ్రి బెల్ట్‌తో బెదిరించే వీడియోను ఖండించాల్సింది పోయి.. దానిపై అసభ్యకర జోకులు వేయటం, మరో వీడియోలో ఓ చిన్నారి బాత్‌టబ్ స్నానంపై అసభ్యకరంగా మట్లాడటంపై హీరో సాయిధరమ్ తేజ్ ఎక్స్‌లో పోస్టు చేశారు. అలాంటి వ్యక్తులు, వేదికలపై తక్షణం చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను రాష్ట్ర డీజీపీ, సీఎంవో, షీటీమ్స్‌ను ట్యాగ్‌చేశాడు. స్పందించిన యంత్రాంగం.. నిందితులపై కొత్త చట్టాల ప్రకారం కేసు నమోదు చేసింది.

తండ్రి కూతురిపై అసభ్య కామెంట్లు

ఓ వీడియోలో తండ్రి, కూతురు సంబంధాన్ని తప్పుగా చూపిస్తూ ప్రణీత్ హన్మంతు, ఆది నారాయణ, డల్లాస్ నాగేశ్వర్‌రావు, బుర్ర యవరాజ్ వెకిలి చేష్టలు చేశారు. ఆ వీడియోపై ఇష్టారీతిన మాట్లాడారు. వీరిలో ప్రణీత్ హన్మంతు తండ్రి అరుణ్‌కుమార్ ఐఏఎస్ కాగా, అన్న ప్రముఖ ఇన్‌స్టాగ్రామ్ ఇన్‌ఫ్లుయెన్సర్ అజయ్ (ayejude). ఇంతటి వ్యక్తిపై మీద కేసు నమోదు చేశామని చెప్తున్న పోలీసులు ఏ మేరకు చర్యలు తీసుకుంటారు? అనేది సందేహంగా మారింది. తాజాగా ఆన్‌లైన్ రోస్టింగ్‌పై సీఎం రేవంత్, మంత్రి సీతక్క సైతం స్పందించారు. 'తండ్రీ కూతుళ్ల అనుబంధాన్ని కొంతమంది నీచులు వక్రీకరించడం దారుణం. సామాజిక మాధ్యమాల్లో రెచ్చిపోయిన దుర్మార్గులపై కేసు నమోదు చేశాం. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటాం' అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఏమిటీ ఆన్‌లైన్ రోస్టింగ్?

రోస్టింగ్ అనేది సోషల్ మీడియాలో కొత్త ట్రెండ్. దీనిలో ఒక వ్యక్తి లేదా నలుగురైదుగురు లైవ్‌లోకి వచ్చి, ఏదైనా అంశం, వీడియోపై మాట్లాడుతూ, కామెంట్లు చేస్తూ ఎక్కువ మంది ప్రేక్షకులను రంజింపజేయటం. హాస్యానికి మారుపేరైన ఆన్‌లైన్ రోస్టింగ్‌ను రోత హాస్యానికి కేరాఫ్‌గా కొందరు మృగాళ్లు మార్చారు. మొదట్లో ఆన్‌లైన్ రోస్టింగ్ సంస్కృతి సన్నిహితులు, కుటుంబీకులు, స్నేహితుల మధ్య ఉండేది. ఇప్పుడు అది అసభ్యకర వేదికగా మారింది.

కానిస్టేబుల్ శిక్షణకు ఆహ్వానం

హైదరాబాద్, జూలై 8 (నమస్తే తెలంగాణ) : కానిస్టేబుల్ అభ్యర్థులకు 9 నెలలుగా కొనసాగుతున్న శిక్షణకు వివిధ కారణాలతో హాజరుకాని 130 మందికి రాష్ట్ర పోలీస్ అకాడమీ ఆహ్వానం పంపింది. వీరంతా ఈ నెల 22లోపు ఆయా శిక్షణ కేంద్రాల్లో రిపోర్టు చేయాలని కోరింది.

రేపు డీఈఈ సెట్

హైదరాబాద్, జూలై 8 (నమస్తే తెలంగాణ) : టీజీ డీఈఈ సెట్‌ను ఈ నెల 10న నిర్వహించనున్నట్టు సెట్ కో కన్వీనర్ శ్రీనివాసచారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం తెలుగు మీడియం, మధ్యాహ్నం ఇంగ్లిష్, ఉర్దూ మీడియం వారికి ఆన్‌లైన్‌లో పరీక్షలు ఉంటాయని పేర్కొన్నారు. ఇప్పటికే హాల్‌టికెట్లను విడుదల చేసినట్లు తెలిపారు. విద్యార్థులు సకాలంలో హాజరవ్వాలని సూచించారు.

ఎప్‌సెట్ వెబ్ ఆప్షన్ల నమోదు షురూ

హైదరాబాద్, జూలై 8 (నమస్తే తెలంగాణ) : ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలు కల్పించే టీజీ ఎప్‌సెట్ వెబ్ ఆప్షన్ల నమోదు సోమవారం నుంచి ప్రారంభమైంది. తొలిరోజు 8,823 మంది వెబ్ ఆప్షన్లను ఎంచుకున్నారు. ఈ నెల 15 వరకు వెబ్ ఆప్షన్ల ఎంపికకు అవకాశముంది. సోమవారం వరకు 95,655 మంది కౌన్సెలింగ్‌కు హాజరైనట్లు సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన ఒక ప్రకటనలో తెలిపారు.

కోతులు దుంకితే వైర్లు తెగిపడ్డాయట!

- గంగాధరలో ప్రమాదానికి ఇదే కారణమన్న విద్యుత్తు శాఖ ఏడీ
- 11 కేవీ విద్యుత్తు తీగలు తెగిపడి ఇద్దరు విద్యార్థులకు గాయాలు
- కరీంనగర్ జిల్లా జ్యోతిబాపూలే బాలుర పాఠశాలలో ఘటన

దవాఖానలో చికిత్స పొందుతున్న విద్యార్థి అశ్విత్

గంగాధర, జూలై 8: కోతులు దుంకితే వైర్లు తెగిపడుతయా? నమ్మడానికి ఆశ్చర్యంగా ఉన్నా ఇది నిజమే! గంగాధర జ్యోతిబాపూలే బాలుర పాఠశాలలో అలాగే తెగిపడ్డాయట! విద్యుత్తు శాఖ ఏడీ సత్యనారాయణ చెప్పిన మాట ఇది! ఈ ఘటనలో ఇద్దరు విద్యార్థులకు గాయాలు కాగా.. ఇది చూసిన మరో ఇద్దరు విద్యార్థులు స్పృహ తప్పి పడిపోయారు. పాఠశాల సిబ్బంది, విద్యార్థుల వివరాల ప్రకారం.. సోమవారం ఉదయం 5:30 గంటల సమయంలో కరీంనగర్ జిల్లా గంగాధరలోని జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల విద్యార్థులు కాలకృత్యాలు తీర్చుకుంటున్నారు. ఇదే సమయంలో పాఠశాలపై నుంచి వెళ్లే 11 కేవీ విద్యుత్తు తీగలు తెగి ఇద్దరు విద్యార్థులపై పడ్డాయి. ఇంటర్ చదువుతున్న విద్యార్థి ఓ అశ్విత్ నడుము, చేతులపై, 7వ తరగతి చదువుతున్న విద్యార్థి ఏ అశ్విత్‌కు కాలిపై గాయాలయ్యాయి. కింద పడిపోయిన విద్యార్థులను చూసి మరో ఇద్దరు విద్యార్థులు భయంతో స్పృహతప్పి పడిపోయారు. గాయపడిన ఇద్దరిని చికిత్స కోసం కరీంనగర్ సర్కారు దవాఖానకు తరలించారు. స్పృహతప్పిన విద్యార్థులకు స్థానిక పీహెచ్‌సీలో చికిత్స చేయించారు. విద్యార్థులందరూ క్షేమంగా ఉన్నారని పాఠశాల ప్రిన్సిపాల్ సరిత తెలిపారు. తీగలు తెగిపడిన సమయంలో కరెంటు సరఫరా లేనందున పెను ప్రమాదం తప్పిందని సిబ్బంది తెలిపారు. విద్యుత్తు శాఖ ఏడీ సత్యనారాయణ సంఘటనా స్థలాన్ని పరిశీలించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల సమీపంలో కోతులు ఎక్కువగా ఉండటం, అవి తీగలపై దుంకడంతో రెండు వైర్లు ఒకదానికొకటి తాకి తెగిపడ్డాయని తెలిపారు. పాఠశాల మైదానంపై నుంచి వెళ్తున్నాయని విద్యుత్ వైర్లను తరలించడానికి రెండేండ్ల క్రితమే రూ.90 వేలు డీడీ కట్టినట్టు భవన యజమాని రుద్రాక్ష అనిల్ చెప్పాడు. ఇప్పుడు ఆ డీడీ లాప్స్ అయ్యిందని, మరోసారి డీడీ కట్టాలని అధికారులు చెప్పారని అనిల్ తెలిపాడు.

ఎస్సై మృతికి కారకులను బర్తరఫ్ చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న మన్నె శ్రీధర్‌రావు

ఖైరతాబాద్, జూలై 8 : అశ్వారావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ మృతికి కారకులైన అధికారులు, సిబ్బందిని వెంటనే బర్తరఫ్ చేయాలని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు మన్నె శ్రీధర్‌రావు డిమాండ్ చేశారు. నవీన్‌నగర్‌లోని మాల మహానాడు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పేద కుటుంబానికి చెందిన శ్రీనివాస్ ఎస్సై స్థాయికి ఎదిగారని చెప్పారు. అశ్వారావుపేటలో విధులు నిర్వహిస్తుండగా, సీఐ జితేందర్‌రెడ్డి, కానిస్టేబుళ్లు వేధింపులకు గురిచేయడంతో ఆత్మహత్యకు పాల్పడ్డారని తెలిపారు. ఆయన మృతితో తల్లిదండ్రులు, భార్య, పిల్లలు పెద్ద దిక్కును కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీనివాస్ మృతికి కారకులైన అధికారులు, సిబ్బందిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మాల ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్లు వెంకటేశ్వర్లు, రమేశ్ పాల్గొన్నారు. శ్రీనివాస్ మృతికి కారకులను సర్వీస్ నుంచి తొలగించాలని మాల సంఘాల జేఏసీ చైర్మన్ రాంచందర్ డిమాండ్ చేశారు. మింట్ కాంపౌండ్‌లో శ్రీనివాస్ చిత్రపటానికి నివాళులర్పించారు. బాలకిషన్, వెంకన్న, కాశీనాథ్, అచ్యుతయ్య, కృష్ణ, రమేశ్, శంకర్, సంఘయ్య, మల్లేశ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఇసుక టిప్పర్‌ను వదిలిపెట్టేందుకు లంచం

- రెడ్‌హ్యాండెడ్‌గా ఏసీబీ చిక్కిన హవేళీఘనాపూర్ ఎస్సై
- మధ్యవర్తి ద్వారా తీసుకుంటూ పట్టుబడిన ఆనంద్‌గౌడ్

ఏసీబీకి పట్టుబడిన ఎస్సై ఆనంద్‌గౌడ్

మెదక్‌రూరల్, జూలై 8: అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా పట్టుకున్న టిప్పర్‌ను వదిలిపెట్టేందుకు మెదక్ జిల్లా హవేళీఘనాపూర్ ఎస్సై ఆనంద్‌గౌడ్ లంచం డిమాండ్ చేశారు. సోమవారం మధ్యవర్తి నుంచి రూ.20 వేలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు ట్రాప్ చేసి పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ మీడియాతో మాట్లాడుతూ.. మెదక్ పట్టణానికి చెందిన పూలగంగాధర్ టిప్పర్ ఈ నెల 29న ఇసుకను తరలిస్తూ పట్టుబడింది. దీంతో టిప్పరు వదిలిపెట్టేందుకు ఎస్సై ఆనంద్‌గౌడ్ రూ.50 వేలు డిమాండ్ చేయగా రూ.20 వేలు ఇచ్చేందుకు ఒప్పందం కుదిరింది. ఈ కేసులో పూలగంగాధర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. మధ్యవర్తి మస్తాన్ అనే వ్యక్తి హవేళీఘనాపూర్ పెట్రోల్ బంక్ వద్దకు వచ్చి డబ్బులు తీసుకెళ్లి ఎస్సై ఆనంద్‌గౌడ్‌కు ఇవ్వగా పట్టుకొని విచారణ చేపడుతున్నట్టు ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ తెలిపారు.

న్యాయవాది అరెస్ట్ అప్రజాస్వామికం

బార్ అసోసియేషన్ న్యాయవాదుల ఖండన

భద్రాచలం, జూలై 8 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణానికి చెందిన న్యాయవాది ఏవీ కృష్ణప్రసాద్ విషయంలో పోలీసులు వ్యవహరించిన తీరు అప్రజాస్వామికమని బార్ అసోసియేషన్ న్యాయవాదులు ఖండించారు. జ్యుడీషియల్ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి వెంకటేశ్వర్లు, ఏఎస్పీ అంకిత్‌కుమార్ సంఖ్యార్‌కు సోమవారం వినతిపత్రం ఇచ్చారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చైతన్య మాట్లాడుతూ.. 2021లో కూనవరానికి చెందిన చెక్కా దేవి కేసు విషయంలో కృష్ణప్రసాద్‌కు, ఆమెకు మధ్య పొరపొచ్చాలు వచ్చాయని, దీంతో జూలై 3న ఆమె స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు శుక్రవారం ఆయనను అరెస్ట్ చేశారని తెలిపారు. అరెస్ట్ చేయడానికి కృష్ణప్రసాద్ ఇంటికి వచ్చిన పోలీసులు అమానుషంగా ప్రవర్తించారని విమర్శించారు. దీనిపై న్యాయవాదులు న్యాయమూర్తికి విన్నవించడంతో పోలీసులపై ఎఫ్ఐఆర్‌కు ఆదేశించారని తెలిపారు. ప్రస్తుతం కృష్ణప్రసాద్ భద్రాచలం సబ్ జైలులోనే ఉన్నట్టు చెప్పారు.

సికాస మాజీ నేత అరెస్ట్

మొదటిపేజీ తరువాయి...

అందించడంతో చాలామంది విప్లవ సంఘాల నాయకులు, సభ్యులు లొంగిపోగా వారికి సర్కారు చేయూతనిచ్చింది. ఈ క్రమంలో చాలా మంది జనజీవన స్రవంతిలో కలిసిపోయారు. తాజాగా రమాకాంత్ అరెస్టుతో లొంగిపోయిన మావోయిస్టులు, సానుభూతిపరులు, విప్లవ సంఘాల నాయకుల్లో అలజడి మొదలైంది. పోలీసులు చెబుతున్నది నిజమే అయితే రమాకాంత్‌ను ముందుగా మందలించాల్సిందని, అలాంటిదేం లేకుండానే నేరుగా అరెస్టు చేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రమాకాంత్ అరెస్టుతో సింగరేణి వ్యాప్తంగా ఆందోళన మొదలైంది. సికాస కార్యకలాపాలపై నిఘా, రమాకాంత్ అరెస్టు కోసం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్టు తెలుస్తున్నది.

కరపత్రాలు పంచుతుండగా అరెస్ట్ చేశాం : ఏసీపీ

ఫర్టిలైజర్‌సిటీ/జమ్మికుంట/రామకృష్ణాపూర్ : మావోయిస్టు నేత మహ్మద్ హుస్సేన్ (అలియాస్ సుధాకర్ అలియాస్ రమాకాంత్)ను సోమవారం మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్‌లోని ఆర్‌కే 1గని రోడ్‌లో అరెస్ట్ చేసినట్టు మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఏసీపీ రవికుమార్ సోమవారం తెలిపారు. రెండు నెలలుగా మావోయిస్టు భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి సింగరేణి కోల్‌బెల్ట్ ఏరియాలో సికాస (సింగరేణి కార్మిక సమాఖ్య) పునర్నిర్మాణం కోసం రమాకాంత్ కృషి చేస్తున్నాడని సమాచారం ఉందని, రామగుండం సీపీ ఎం శ్రీనివాస్ ఆదేశాల మేరకు డీసీపీ ఎగ్గడి భాస్కర్ ఆధ్వర్యంలో ప్రత్యేక టీంలు ఏర్పాటు చేశామని చెప్పారు. మందమర్రి, రామకృష్ణాపూర్ ప్రాంతాల్లో మావోయిస్టు సానుభూతిపరులకు కరపత్రాలు పంచుతున్నట్టు తెలిసిందన్నారు. బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, మందమర్రి సీఐ శశిధర్‌రెడ్డి, ఎస్ఐ జీ రాజశేఖర్ సిబ్బంది సోమవారం పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఆర్‌కే 1 గని రోడ్‌లో బ్యాగ్‌తో ఉన్న వ్యక్తి వారిని చూసి పారిపోయేందుకు ప్రయత్నించగా పట్టుకున్నట్టు చెప్పారు. అతడిని తనిఖీ చేస్తే మావోయిస్టుల పేరుతో పోస్టర్లు, కరపత్రాలు లభించాయని, అదుపులోకి తీసుకొని విచారిస్తే జమ్మికుంటకు చెందిన మహ్మద్ హుస్సేన్ అని తేలిందని వివరించారు.

సింగరేణి కార్మికుడి నుంచి మావోయిస్టుగా..

మహ్మద్ హుస్సేన్ 1978 నుంచి 1981 వరకు కేకే-2 గనిలో జనరల్ మజ్దూర్‌గా పనిచేసి ఉద్యోగానికి రాజీనామా చేసి మావోయిస్టు పార్టీలో చేరాడు. ఉత్తర తెలంగాణ కమిటీ మెంబర్‌గా ఎదిగాడు. మావోయిస్టు అనుబంధ సంఘమైన సింగరేణి కార్మిక సమాఖ్య వ్యవస్థాపక సభ్యుడిగా, సీవోగా పనిచేశాడు. 2009లో ఝార్ఖండ్‌లో అరెస్టయి 2013 వరకు జైలు జీవితం గడిపాడు.

ఎందుకు తీసుకెళ్లారో చెప్పాలి : మానవ హక్కుల వేదిక

జమ్మికుంటలోని తన ఇంట్లో ఉన్న మహమ్మద్ హుస్సేన్‌ను సోమవారం తెల్లవారుజామున పోలీసులు దౌర్జన్యంగా చొరబడి జీపులో ఎక్కించుకొని వెళ్లిపోయారని మానవ హక్కుల వేదిక ఒక లేఖలో వెల్లడించింది. మఫ్టీలో వచ్చినవాళ్లు పోలీసులమని చెప్పటం తప్ప, ఎక్కడి నుంచి వచ్చారు?, ఎందుకు తీసుకెళ్తున్నారో కనీసం చెప్పలేదని మానవ హక్కుల వేదిక ఉభయ రాష్ట్రాల సమన్వయ కమిటీ సభ్యుడు ఎస్ జీవన్‌కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ తిరుపతయ్య పేరిట విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు. మహ్మద్ హుస్సేన్ పదేళ్లుగా సాధారణ, చట్టబద్ధమైన జీవనం సాగిస్తున్న సీనియర్ సిటిజన్ అని, ఒక పాత పరిచయస్తునికి కోర్టులో ష్యూరిటీ పడ్డాడనే ఏకైక కారణంతో పోలీసులు ఇలా అక్రమ పద్ధతుల్లో పట్టుకెళ్లడం పౌర హక్కుల ఉల్లంఘన కిందికే వస్తుందని చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పాలకులు వెంటనే కల్పించుకొని పోలీసుల దౌర్జన్యాన్ని ఆపించి హుస్సేన్‌ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

హుస్సేన్ ప్రాణాలకు ప్రభుత్వానిదే బాధ్యత : హరీశ్

హైదరాబాద్, జూలై 8 (నమస్తే తెలంగాణ) : పదేండ్లుగా జన జీవన స్రవంతిలో ఉన్న మహ్మద్ హుస్సేన్ అలియాస్ రమాకాంత్ ప్రాణాలకు ఏదైనా జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాలని మాజీ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. హుస్సేన్ అరెస్టు తీరును ఖండిస్తూ సోమవారం ఎక్స్ వేదికగా స్పందించారు. మహ్మద్ హుస్సేన్‌ను పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారని మానవ హక్కులు, ప్రజా సంఘాల నేతలు ఆరోపిస్తున్నారని చెప్పారు. తక్షణమే డీజీపీ ఈ వ్యవహారంపై స్పందించి హుస్సేన్ ఆచూకీపై ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాపాలన అని చెప్పుకొంటూ అక్రమ నిర్బంధాలు, అరెస్టులు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి తగదని హితవు పలికారు. ప్రజా సంఘాల లేఖను ఎక్స్‌లో పోస్టు చేశారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చు.
ఇ-టెండరు ప్రకటన నం. 12-2024
తేది: 08-07-2024
PUB/0652

దిగువ తెలిపిన పనుల కొరకు సీనియర్ డివిజినల్ ఇంజినీర్/కో-ఆరిడనేషన్/గుంతకల్ వారు భారత రాష్ట్రపతి తరపున ఇ-టెండర్లు కోరుచున్నారు.

ముగింపు తేది మరియు సమయ: 02-08-2024న 15.00 గంటలకు

క్ర.సం.01, టెండర్ నం. Engg-GTL-Coord-1625, **పని వివరణ:**గుంతకల్-DRM ఆఫీస్‌లో రూఫ్‌కు సంబంధించి రూఫ్ లీకేజీల మరమ్మతులు, బ్రాంచ్ ఆఫీసర్స్ ఛాంబర్స్ అన్ని టాయిలెట్ల బ్లాకుల నవీకరణ. **ప్రకటిత విలువ:** రూ. 1,18,44,181.81 పైసలు, **బయానా:** రూ. 2,09,200.00 పైసలు.

క్ర.సం.02, టెండర్ నం. Engg-GTL-Coord-1626, **పని వివరణ:** Sr.DEN/Central/GTL అధికార పరిధిలో LC రోడ్ సర్వేస్‌లు, గేట్ లాడ్జీలు, టాయిలెట్లు, బారికేడింగ్ హైట్ గేజ్‌లు మరియు ఇండికేటర్ బోర్డ్స్ మొదలగునవి మెరుగుదల. **ప్రకటిత విలువ:** రూ. 1,31,41,873.63 పైసలు, **బయానా:** రూ. 2,15,700.00 పైసలు.

క్ర.సం.03, టెండర్ నం. Engg-GTL-West-1627, **పని వివరణ:**DEN/West/GTL అధికార పరిధిలో LC రోడ్ సర్వేస్‌లు, గేట్ లాడ్జీలు, బారికేడింగ్ మరియు హైట్ గేజ్‌లు మొదలగునవి మరమ్మతులు. **ప్రకటిత విలువ:** రూ. 73,69,295.52 పైసలు, **బయానా:** రూ. 1,47,400.00 పైసలు.

క్ర.సం.04, టెండర్ నం. Engg-GTL-West-1628, **పని వివరణ:**(SW-I): తిరుపతి-TPTY యార్డ్‌లో పాడైన వాటర్ పైప్‌లైన్‌కు మరమ్మతులు. (SW-II): తిరుపతి-TPTY యార్డ్ వద్ద CH: 90/24 to 92/10 వద్ద యార్డ్ డ్రెయిన్‌కు మరమ్మతులు. **ప్రకటిత విలువ:** రూ. 83,77,928.69 పైసలు, **బయానా:** రూ. 1,67,600.00 పైసలు.

క్ర.సం.05, టెండర్ నెం. Engg-GTL-Coord-1629, **పని వివరణ: SW-I:** గుంతకల్: SSE/W/WW/GTL సబ్ డివిజన్ పరిధిలో, GRP ట్యాంక్స్ ఏర్పాటుచేయుట మరియు మెయిన్ పైప్‌లైన్ అరేంజిమెంట్స్ మొ. **SW-II:** గుంతకల్: శిథిలమైన 1.00 లక్షల లీటర్ల సామర్థ్యపు ఆర్‌సీసి ఓవర్‌హెడ్ ట్యాంక్ స్థానంలో ట్విన్ లైన్‌లో కొత్త 1.00 లక్షల లీటర్ల సామర్థ్యపు జిఆర్‌పి ట్యాంక్‌ని ఏర్పాటు చేయుట. **SW-III:** గుంతకల్: పైప్‌లైన్ అరేంజిమెంట్స్ మరియు పంప్‌హౌస్‌తో సహా ప్రస్తుతమున్న జిఎల్‌ఆర్ 5.00 లక్షల లీటర్ల సామర్థ్యపు స్థానంలో 7.00 లక్షల లీటర్ల ఆగ్‌మెంటింగ్ సామర్థ్యంతో రిప్లేస్‌మెంట్. **ప్రకటిత విలువ:** రూ.4,29,85,449.32 పైసలు, **బయానా:** రూ. 3,64,900.00 పైసలు.

క్ర.సం. 06, టెండర్ నెం. Engg-GTL-Central-1630, **పని వివరణ:** గుంతకల్ డివిజన్: DEN/North/GTL, DEN/West & Sr.DEN/Central అధికార పరిధిలో కవచ్ అమలు కొరకు ప్రస్తుతమున్న రైల్వే లైన్ సర్వే నిర్వహించుట ద్వారా ప్రతిపాదిత గ్రేడియంట్ వెరిఫికేషన్. **ప్రకటిత విలువ:** రూ.1,06,76,580.00 పైసలు, **బయానా:** రూ. 2,03,400.00 పైసలు.

క్ర.సం. 07, టెండర్ నెం. Engg-GTL-West-1631, **పని వివరణ:** తిరుపతి వద్ద గరుడ రెస్ట్ హౌస్‌కు మరమ్మతులు, తిరుపతి వద్ద ORH & తిరుమల వద్ద ORH. **ప్రకటిత విలువ:** రూ.71,62,361.03 పైసలు, **బయానా:** రూ. 1,43,300.00 పైసలు.

క్ర.సం.08, టెండర్ నం. Engg-GTL-North-1632, **పని వివరణ:** DEN/North/GTL అధికార పరిధిలో LC రోడ్ సర్వేస్‌లు, గేట్ లాడ్జీలు, టాయిలెట్లు, బారికేడింగ్ హైట్ గేజ్‌లు మరియు ఇండికేటర్ బోర్డ్స్ మొదలగునవి మెరుగుదల. **ప్రకటిత విలువ:** రూ. 1,93,90,990.89 పైసలు, **బయానా:** రూ. 2,47,000.00 పైసలు.

పదేని సవరణ ఆన్‌లైన్‌లో మాత్రమే జారీచేయబడును

డివిజినల్ రైల్వే మేనేజర్, పనులు, గుంతకల్

టెండరు ప్రకటన నం. NED/E-13& 14/2024-25 తేది: 04-07-2024
PUB/0653

www.ireps.gov.inలో దిగువ **ఇ-టెండర్ల** కు ఆఫర్లు కోరబడుచున్నవి.

క్ర.సం. 01, **టెండర్ నెం.** NED/E-13/2024-25, **పనిపేరు:** నాందేడ్ డివిజన్-కంట్రోల్ ప్యానెల్స్‌తో సహా కాలం చెల్లిన LT/HT స్విచ్‌గేర్ రిప్లేస్‌మెంట్ మరియు కొత్తవి అమర్చుట **సుమారు వ్యయం:** రూ. 78,07,685/-, **బిడ్ సెక్యూరిటీ:** రూ. 1,56,200/-, **ఆఫర్ చెల్లుబాటు:** 60 రోజులు, **పూర్తిచేయు కాలం:** 6 నెలలు, లభ్యత: www.ireps.gov.in నాందేడ్ డివిజన్ అడ్మిని స్ట్రేషన్ క్రింద, **ముగింపు తేది మరియు సమయం:** 26-07-2024న 15.00 గం.

క్ర.సం.: 02, **టెండర్ నెం.** NED/E-14/2024-25, **పనిపేరు:** నాందేడ్ డివిజన్: నాందేడ్ డివిజన్‌లో అవసరమైన ప్రదేశాల వద్ద (ఎసి, వాటర్ కూలర్ మరియు వివిధ సామర్థ్యాల పంపులు)తో సహా, పాడైన ఐటంల రిప్లేస్‌మెంట్ మరియు కొత్తవి అమర్చుట **సుమారు వ్యయం:** రూ. 88,64,846/-, **బిడ్ సెక్యూరిటీ:** రూ. 1,77,300/-, **ఆఫర్ చెల్లుబాటు:** 60 రోజులు, **పూర్తిచేయు కాలం:** 6 నెలలు, లభ్యత: www.ireps.gov.in నాందేడ్ డివిజన్ అడ్మిని స్ట్రేషన్ క్రింద, ముగింపు తేది మరియు సమయం: 26-07-2024న 15.00 గం.

టెండర్ డాక్యుమెంట్, అర్హతా ప్రమాణాలు, ప్రత్యేక నిబంధనలు మొదలగు వాటి కొరకు పైన తెలిపిన వెబ్‌సైట్ చూడండి. ఆఫర్ దాఖలుచేయు ముందు ఏదేని సవరణ కొరకు తనిఖీ చేసుకోవలెను.

A0831 **డివిజినల్ రైల్వే మేనేజర్, ఎలక్ట్రికల్, నాందేడ్**

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ www.ireps.gov.in లేదా http://www.scr.indianrailways.gov.in దర్శించండి.

తగ్గించబడిన టికెట్ ధరలతో చూసి ఆనందించండి :
సింగిల్ స్క్రీన్స్ : 175/-,110/-, 50/-, మల్టిప్లెక్స్ : 295/- 350/-
UNANIMOUS EPIC BLOCKBUSTER

సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.00,2.15,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
మల్లికార్జున 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
భ్రమరాంబ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
తారకరామ 70 - కాచిగూడ(2డి తెలుగు) 10.45,2.15,5.45,9.15
మెగా 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
ప్రశాంత్ - సికింద్రాబాద్
మహాలక్ష్మి 70 కాంప్లెక్స్ - కొత్తపేట్
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
11.00,2.15,2.30,6.15,9.20,9.30
ఏషియన్ ముకుంద్ - మేడ్చల్
సాయిరంగ - మియాపూర్
విజేత ఎ/సి - బోరబండ
సుష్మ ఎ/సి - వనస్థలిపురం
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ
వైజయంతి - నాచారం
సూపర్ ఎ/స